ప్రతిపక్షం

www.prathipaksham.in



సోమవారం 23.02.2026 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 334 పేజీలు:8 | ₹5

ఆసియా కప్ విజేత భారత్ 8

@prathipaksham | prathipaksham tv telugu



గోదావరి, కృష్ణా జలాల్లో
రాష్ట్ర హక్కులను కాపాడుతాం

నదీ జలాల వినియోగంపై శాసనసభలో చర్చిస్తాం

> తెలంగాణ నీటి హక్కుల విషయంలో శాశ్వత పరిష్కారం కోరుకుంటున్నాం. ఒక ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ముందుకు వెళుతున్నాం. అవసరమైన నిధులను సమీకరిస్తున్నాం. ఎంతటి జఠిలమైన సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కారమవుతుంది. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుతూ శాశ్వత పరిష్కారం కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయి. మాకు ఎలాంటి బేషజాలు లేవు.
>
> – ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తప్పుడు ప్రచారం వద్దు.. సూచనలివ్వండి
- జూన్ 2 లోపు 'దేవాదుల' భూసేకరణ కోసం 600 కోట్లు
- కాళేశ్వరం ప్రాజెక్టును గాలికి వదిలేయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను పరిశీలన

ప్రతిపక్షం ప్రతినిధి, ములుగు

ఫిబ్రవరి 22: గోదావరి నదీ జలాల వినియోగం, దానిపై తలెత్తిన వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్రంగా ఒకరోజు చర్చిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుతామని, ఆ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు అక్కరలేదని పునరుద్ఘాటించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ఆదివారం ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇంజనీర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం ప్రాజెక్టు స్థితిగతులపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

దేవాదుల భూసేకరణ కోసం 600 కోట్లు

ములుగు జిల్లాలోని జె చొక్కారావు ...:: మిగతా 2లో

మూసీ సుందరీకరణ కాదు..
రియల్ ఎస్టేట్ దోపిడీ



- ఇండ్లు కూల్చి, భూములు ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుట్ర
- మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు
- మాజీ మంత్రి హరీష్ రావు
- మధు పార్క్ అపార్ట్‌మెంట్ నివాసితులకు పరామర్శ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 22: మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లను కూల్చివేసే ప్రయత్నం జరుగుతోందని, ఇది సుందరీకరణ కాదని రియల్ ఎస్టేట్ దోపిడీ అని బీఆర్ఎస్ మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆరోపించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ప్రభావంతో ఇళ్లు కోల్పోతున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్ నివాసితులను ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కృష్ణారావు, పార్టీ నాయకులు కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ముఖ్యమంత్రి వేస్తున్న ప్రతి అడుగులో భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపార ప్రయోజనాలే దాగి ఉన్నాయి. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చి, భూములను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుట్ర జరుగుతోంది" అని ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని స్పష్టం చేసిన ఆయన, గతంలో కేసీఆర్‌నాయకత్వంలోని ప్రభుత్వం రూ. 3,800 కోట్లతో ఎస్టీపీల నిర్మాణాన్ని ప్రారంభించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మూసీలోకి మళ్లించే డీపీఆర్‌లను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. అయితే ఒక్క ఇల్లు కూడా కూల్చే ఆలోచన అప్పట్లో రాలేదని పేర్కొన్నారు. "ప్రస్తుతం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి స్థాయి డీపీఆర్ లేదు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కాలేదు. పర్యావరణ అనుమతులు లేవు. సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ కూడా జరగలేదు. అలాంటప్పుడు ప్రజలకు ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు ఎలా ఇస్తారు?" అని ప్రశ్నించారు. పేదలకు సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్యాంపు కార్యాలయాల నిర్మాణం, ఇతర కార్యక్రమాలకు వందల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీష్ రావు హెచ్చరించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, చట్టపరంగా పూర్తి స్థాయి పోరాటం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.



10 కాదు... 15 శాతం: ట్రంప్

మళ్లీ టారిఫ్‌ల మీద టారిఫ్‌లు విధిస్తూనే ఉన్నారు. ముందుగా ప్రపంచ దేశాలన్నింటిపై 10 శాతం టారిఫ్ విధిస్తున్నామని ప్రకటించిన ట్రంప్.. కాసేపటికే వాటిని మరింత పెంచారు. గ్లోబల్ దిగుమతులపై 15 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు.

7



అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు

ఉగ్రవాదులే లక్ష్యమని చెప్పి అఫ్గానిస్థాన్ పై పాకిస్థాన్ దాడులకు పాల్పడింది. పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లోని నివాస ప్రాంతాలపై దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలువురు అఫ్గాన్ పౌరులు మృతిచెందారు.

7



బీజేపీ చీఫ్ రామచందర్ రావు అరెస్టు

- బాన్సువాడ వెళ్లేందుకు ప్రయత్నం
- రామచంద్రరావు నివాసం వద్ద ఉద్రిక్తత
- పోలీసులు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తోపులాట
- ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయిస్తోంది
- బీజేపీ కార్యకర్తలపై, హిందువులపై దాడి చేస్తే సహించబోం
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 22: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు హైదరాబాద్ తార్నాకలోని ఆయన నివాసం వద్ద ఆయనను ఆదివారం అరెస్టు చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు బాన్సువాడ వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు ఆయనను అరెస్టు చేసి పీఎస్ కు తరలించారు. దీంతో రామచంద్రరావు నివాసం వద్ద ఉద్రిక్తత

...:: మిగతా 2లో

మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు


- మల్లా రాజిరెడ్డి, నర్సింహరెడ్డి సహా 16 మంది మావోల సరెండర్
- మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 22: మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆసిఫాబాద్ అడవుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహరెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. వీరితో పాటు మరో 16 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ప్రస్తుతం దేవ్‌జీ కేంద్ర మావోయిస్టు పార్టీ సెక్రటరీ జనరల్‌గా కొనసాగుతున్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీకి దేవ్‌జీ సారథ్యం వహిస్తున్నారు. మావోయిస్ట్ అగ్రనేతల లొంగుబాటు పార్టీకి పెద్ద దెబ్బగా మారే ప్రమాదముందని, నియామకాలు, ఆర్థిక వనరులు, కార్యకలాపాల సమన్వయంపై ప్రభావం పడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మావోయిస్టు నేతల లొంగుబాటు అంశంలో అధికారిక ప్రకటన వెలువడే వరకు ఉత్కంఠ కొనసాగనుంది. కాగా, దేవ్‌జీ టార్గెట్‌గా కేంద్ర బలగాలు కర్రెగుట్టల్లో భారీ కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. దీంతో సురక్షిత లొంగుబాటు కోసం ఆయన తెలంగాణను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూడా దేవ్‌జీ బాటలోనే సరెండర్ కావాలని చూస్తున్నట్లు సమాచారం. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మార్చి 31లోపు మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని, అప్పటి లోపు మావోయిస్టులు లొంగిపోవాలని, ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. డెడ్ లైన్ దగ్గర పడుతున్న కొద్ది మావోయిస్టుల

...:: మిగతా 2లో





సైనికాధికారుల రచనలపై ఆంక్షలేవీ లేవు

సైనికాధికారులు రచనలు చేయడంపై 20 ఏండ్ల పాటు ఆంక్షలు విధించే ప్రతిపాదనేదీ లేదని, ఇందుకు సంబంధించి క్యాబినెట్‌లో ప్రతిపాదనేదీ చర్చకు రాలేదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం తెలిపారు.

7

అంతర్జాతీయ ఈవెంట్లో
డర్టీ పాలిటిక్స్



- ఏఐ సదస్సులో నిరసనపై కాంగ్రెస్‌పై మోదీ ఫైర్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: అంతర్జాతీయ ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ నేతలు షర్ట్స్ విప్పి నిరసన చేయడాన్ని ప్రధాని మోదీ తప్పుబట్టారు. కాంగ్రెస్ తన డర్టీ పాలిటిక్స్ కోసం అంతర్జాతీయ వేదికను వాడుకుందని మండిపడ్డారు. ఆదివారం మీరట్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. "ఇండియాలో జరిగిన గ్లోబల్ ఈవెంట్‌ను కాంగ్రెస్ పార్టీ తన డర్టీ, నగ్న రాజకీయాలకు వేదికగా మార్చుకుంది. విదేశీ అతిథుల ముందు కాంగ్రెస్ నేతలు నగ్నంగా నడుచుకుంటూ వెళ్లారు. కానీ, దేశం మొత్తానికి

...:: మిగతా 2లో



ఎన్నికల వరకే రాజకీయాలు

- రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే
- గెలిచాక ఏ పార్టీ వారైనా ప్రభుత్వం తరఫున పేదవాడికి సేవ చేయాల్సిందే
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రతిపక్షం ప్రతినిధి, ఖమ్మం

ఫిబ్రవరి 22: మున్సిపల్ నూతన కార్యవర్గ సభ్యులు వార్డుల్లో వారంలో ఐదు రోజులు, రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని, గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరఫున పేదవాడికి సేవ చేయాల్సిందేనని అన్నారు. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలని, అప్పుడే ప్రజల్లో నమ్మకం ఏర్పడి గుర్తింపు వస్తుందని మంత్రి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి కౌన్సిలర్స్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నూతన ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని,

...:: మిగతా 2లో

తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో
1.70 కోట్ల మంది ఓటర్ల తొలగింపు

- ఎస్ఐఆర్ జాబితాను ప్రకటించిన ఈసీ
- గుజరాత్లో అత్యధికంగా 68.12 లక్షల పేర్లు తొలగింపు
- ఇప్పటి వరకు 2.16 కోట్ల ఓట్లు తొలగింపు

ప్రతిపక్షం నేషనల్‌బ్యూరో, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1.70 కోట్లకు పైగా

...:: మిగతా 2లో





భారీ ఉగ్ర కుట్ర భగ్నం

లష్కరే తాయిబా, బంగ్లాదేశ్‌లోని ఉగ్ర గ్రూపుల అండదండలతో భారత్‌లో భారీ ఉగ్ర దాడికి కుట్ర పన్నారన్న అనుమానంతో 8 మంది వ్యక్తులను తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో భద్రతా సంస్థలు అరెస్టు చేశాయి.

7